# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 20- మార్త మరియలు

(MARTHA AND MARY)



సమర్పించినవారు



# 20- మార్త మరియలు (MARTHA AND MARY)

లూకా 10:38-42

గొప్ప పట్టణమైన యెరూషలేము సమీపములో బేతని అను చిన్న గ్రామము కలదు. యేసు బేతని గ్రామమును దర్శించినప్పుడు మార్త, మరియు, వారి సోదరుడు లాజరు అను తన స్నేహితుల ఇంటిలో ఉండెడివాడు. వారు యేసును ఎంతో ప్రేమించిరి. ఒకసారి మార్త ఆహారము సిద్ధపరచుటలో హడావుడిగా ఉండెను. మరియ యేసు పాదముల యొద్ద ఆయన వాక్యమును వినుచుండెను. తన వంట పనిలో తనకు మరియ సహాయము చేయవలెనని మార్త కోరుకొనెను. మార్త యేసునొద్దకు వచ్చి ఇలాగు అడిగెను. "పనిఅంతయు నేనే చేయాలని నా సహోదరి ఉద్ధేశ్యము కలిగియుండుటను గూర్చి నీకు చింత లేదా! ఆమెను నాకు సహాయము చేయమని చెప్పుము." తనకు భోజనం సిద్ధపరచు పనులవలన మార్త తొందర పడుచున్నదని యేసు గుర్తించెను. మార్త మరియలు ఇద్దరు కూడా తనను ప్రేమించుచున్నారని యేసునకు తెలియును. భోజనము సిద్ధపరచుటకంటే దేవుని వాక్యము వినుటయే ఎంతో ప్రాముఖ్యమైనదని కూడా యేసునకు తెలియును. దేవుని వాక్యము వినుటకంటే భోజనము సిద్ధపరచుట అంత ప్రాముఖ్యమైనది కాదని ఎంతో దయతో యేసు మార్తకు చెప్పెను. దేవుని వాక్యము నేర్చుకొనిన తర్వాత వంట చేయుటకు ఎప్పుడూ చాలా సమయము ఉంటుంది.

ప్రార్థన

ప్రభువైన యేసూ! నీ వాక్యమును మేము సంతోషముతో వినుటకును నేర్చుకొనుటకు మాకు బోధించండి. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

లూకా 11:28 ఆయన - 'అవునుగాని దేవుని వాక్యమును విని దానిని గైకొనువారు (సంపాదించుకొనువారు) మరి ధన్యులను చెప్పెను.'

# తేనెటీగ



తేనెటీగ ఎంతో కష్టపడే జీవి. రాత్రింబవళ్ళు విశ్రాంతి లేకుండా ఎంతో కష్టించి పనిచేయుచుండును. తేనెటీగ కష్టము ద్వార పువ్వులు ఫలదీరణము చెందును మరియు మనకు సమృద్ధిగా తేనె తయారగుచున్నది. అయితే దీనిలో విషాదమేమనగా తేనెటీగలు పనిచేయుచూనే ఆ కష్టము ద్వారా చనిపోవును.

మార్త, మరియ మరియు తేనెటీగలు మనకు చక్కని పాఠము నేర్పుచున్నారు. మనము మన పనులలో తేనెటీగ వలే పూర్తిగా నిమగ్నమైనప్పుడు దేవుడు మనకు చెప్పు విషయములు వినలేని పరిస్థితులలో ఉందుము. అలాగు జరిగినయెడల మన విశ్వాసమునకు హాని కలుగును.



## లూకా 10:41-42

41 ప్రభువు, “మార్తా! మార్తా! పనులు ఎక్కువగా
ఉండటం వల్ల నీకు చింత, చిరాకు కలుగుతున్నాయి.
42 నిజంగా చెయ్యవలసింది ఒక్కటే పని. మరియ ఏది
ఉత్తమమో దాన్ని ఎన్నుకొంది. దాన్ని ఆమెనుండి
ఎవ్వరూ తీసుకోలేరు” అని అన్నాడు.



Translated by CLCI Bible College - Nidubrolu